క్లుప్తంగా

ఆర్ఎంపీలపై దాడులు ఆపాలి



ఆర్మూర్‌టౌన్: ప్రథమ చికిత్స అందించే ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎస్ఎంసీ చేస్తున్న దాడులు ఆపాలని ఆర్మూర్ ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఆర్ సాయిలు అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీకి అసోసియేషన్ సభ్యులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి విరుద్ధంగా వైద్యం అందించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్, శ్రీనివాస్, నరేందర్‌గౌడ్, నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్‌గా 'లిటిల్ ఫ్లవర్'



నందిపేట్: మండల కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి అథ్లెటిక్ పోటీల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. అండర్–8, 10, 12, 14 బాల, బాలికల విభాగంలో నిర్వహించిన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు 30 మెడల్స్ సాధించారు. ఇందులో 13 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, 7 బ్రోన్జ్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, వ్యాయమ ఉపాధ్యాయులు వికాస్, నవీన్ క్రీడాకారులను అభినందించారు.

ఏసీపీని కలిసిన నాయకులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డిని మార్యాద పూర్వకంగా కలిశారు. శాంత్రి భద్రతల పర్యవేక్షణ, డ్రగ్స్, గంజాయి నియంత్రణ, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా యువజన నాయకులు యువతకు అవగాహన కల్పించాలని ఏసీపీ సూచించారు. కార్యాక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు హరీశ్, బుయ్యా రాజు, బత్తుల శ్రీనివాస్‌గౌడ్ లవణ్ ఉన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

బోధన్: నాలుగు దశాబ్దాలకు ప్రజలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కేంద్రంలో బీజేపీకి అంగన్‌వాడీ సంక్షేమంపై చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. కనీస వేతనాలు పెంపుదల, ఉద్యోగభద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టామని వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లు రేణుక, విజయలక్ష్మి, అనసూయ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలివెళ్లిన దివ్యాంగులు



బోధన్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని, పలు డిమాండ్లతో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో మహా ధర్నా తలపెట్టింది. ఈ మేరకు నియోజకవర్గంలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో ధర్నాకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. కొత్తగా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు వెంటనే ఫించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్లిన వారిలో షేక్ నజీర్, నాగమణి, రాంపటేల్, కొప్పుల లలిత, అర్చన, సంగీత, రాకేశ్ వర్మ, గోపూర్ సాయిలు, రాజు, హరీశ్, ధర్మయ్య ఉన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: వికలాంగులకు ప్రతినెలా రూ.6 వేలు చెల్లించాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి శాల గంగాధర్ తెలిపారు. ఎడపల్లి నుంచి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించే వికలాంగుల ధర్నాకు మంగళవారం వెళ్లారు. కార్యక్రమంలో గైని రాములు, నాగమణి, రామ్‌పటేల్, సాయమ్మ తదితరులు ఉన్నారు.

అధ్వానం.. పారిశుధ్యం

- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు
- పర్యవేక్షణ చేయని ప్రత్యేకాధికారులు



వృథాగా పోతున్న తాగునీరు



దత్తాపూర్ ఎస్సీ వాడలో పేరుకుపోయిన చెత్త



డ్రెయినేజీ పరిస్థితి

డొంకేశ్వర్(ఆర్మూర్): పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. సర్పంచులు తమ పదవుల నుంచి దిగిపోయాక గ్రామాల్లో పనులు సక్రమంగా జరగడం లేదు. కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. దీంతో పారిశుధ్య నిర్వహణ అటకెక్కింది. వీధుల్లోని డ్రెయినేజీలు అధ్వానంగా మారి కంపుకొడుతున్నాయి. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి కనిపిస్తోంది. జీపీలకు ప్రత్యేకాధికారులుగా ఉన్నవారు సైతం పర్యవేక్షణను పూర్తిగా మరిచారు. దీంతో పల్లె ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. డొంకేశ్వర్ మండలంలో మొత్తం 13 జీపీలు ఉన్నాయి. వీటికి జీపీ కార్యదర్శులతో పాటు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రభుత్వం కులగణన సర్వే, ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అప్పజెప్పడంతో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యాలయాల్లో అడుగు పెట్టడం లేదు. దీంతో ప్రజలకు అందాల్సిన వివిధ రకాల సేవలు అందడం లేదు. ఐతే, ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంట్లు రాకపోవడంతో పనులు చేయలేకపోతున్నామని, కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి ఇబ్బందిగా మారిందని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.

సీసీ డ్రెయినేజీలు లేవు

మండలంలోని చాలా గ్రామాల్లో సీసీ డ్రెయినేజీలు లేవు. ప్రధానంగా ఎస్సీ వాడల్లో అసలే కనిపంచడం లేదు. బండ రాళ్లతో నిర్మించిన డ్రైనేజీలు కూరుపోయాయి. దీంతో మురికినీరు వెళ్లకుండా ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. కొత్తగా సీసీ డ్రైనేజీలు నిర్మించాలని గత సర్పంచులను కోరినా నిర్మించలేదు. ఇటు నిధులు వస్తే తప్ప తాము డ్రైనేజీలను నిర్మించలేమని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. కాలనీల్లో కూడా రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు మంజూరు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



ఎస్సీవాడలో ఎటు చూసినా సమస్యలే కనిపిస్తున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ అధ్వాన్నంగా మారింది. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. కులాయి నీరు వృథాగా పోతోంది. అధికారులు ఇటువైపు వచ్చి చూడడం లేదు. ఇకనైనా స్పందించి సీసీ డ్రెయినేజీ, రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

– సుంకరి రాజేశ్వర్, దత్తాపూర్

వెనకబడ్డ విద్యార్థులపై దృష్టి సారించాలి

- సబ్ కలెక్టర్ వికాస్ మహతో



పరీక్ష పత్రాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

రుద్రూర్: చదువులో వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పోతంగల్ మండలం తిర్మలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లు, విద్యార్థులకు నిర్వహిస్తున్న బేస్‌లైన్ పరీక్షలు, ప్రశ్నాపత్రాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి సామర్థ్యాలను పెంచాలని సూచించారు. హెచ్ఎం అనిత, ఉపాధ్యాయులు ప్రశాంత్, కిరణ్ బాబు, జాన్సీ, శ్యామల తదితరులు ఉన్నారు.

రైతాంగానికి ప్రధాని క్షమాపణ చెప్పాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఆర్మూర్: హిమాచల్‌ప్రదేశ్‌లోని శంభులో రైతులపై బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పోలీసుల దాడులకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి దేవరాంతో కలిసి మాట్లాడారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పాదయాత్ర నిర్వహిస్తున్న రైతులపై లాఠీచార్జి చేయడాన్ని తప్పుబట్టారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సురేశ్, నాయకులు ఆకుల గంగారాం, రాజన్న, గంగాధర్, కిషన్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అణిచివేత సరికాదు

నందిపేట్: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ చేపట్టిన పోరాటంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు కె గంగాధర్ విమర్శించారు. నందిపేట మండలంలోని వెల్మల్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. రైతాంగం పోరాట బాట పట్టి తమ గళాన్ని వినిపించడానికి ఢిల్లీ వెళ్లడానికి ప్రయత్నిస్తుంటే బీజేపీ ప్రభుత్వం అన్నదాతలపై రబ్బర్ బుల్లెట్లతో ఉక్కుపాదం మోపడం దారుణమన్నారు. మహిళా రైతులను పోలీసులు అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజలింగం, అనంతరావు, చిన్నగంగారాం, మల్లన్న, సాయిలు పాల్గొన్నారు.

ఈరోడ్ మార్కెట్‌ను సందర్శించిన వేల్పూర్ ఏఎంసీ



తమిళనాడులోని ఈరోడ్ మార్కెట్‌లో పసుపు పంటను పరిశీలిస్తున్న ఏఎంసీ సభ్యులు

వేల్పూర్: తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ల పరిశీలనకు వెళ్లిన వేల్పూర్ ఏఎంసీ పాలకవర్గ సభ్యులు మంగళవారం తమిళనాడులోని ఈరోడ్ పసుపు మార్కెట్‌ను పరిశీలించారు. రైతులు పసుపు అమ్మే విధానం గురించి తెలుసుకున్నట్లు సభ్యులు తెలిపారు. అక్కడి రైతులు పసుపును అమ్మకం చేయకముందు గోదాంలో నిల్వ చేస్తారన్నారు. వ్యాపారులు చూసి, ధరను కోట్ చేయడానికి ఒక ట్రేలో కొంత పసుపును మాత్రమే ప్రదర్శిస్తారన్నారు. ఆ పసుపును చూసిన వ్యాపారుల్లో ఎవరు ఎక్కువ ధర కోట్ చేస్తే వారికి పసుపును విక్రయిస్తారని పేర్కొన్నారు. మన దగ్గర పసుపును మొత్తం రాశులుగా పోయిస్తారని, ధర వచ్చినా, రాకున్నా వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. తమిళనాడు విధానంతో రైతులకు మంచి ధర వచ్చినప్పుడే అమ్ముకునే సౌకర్యం ఉందన్నారు. ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనీఫ్, వినోద్‌లు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఐక్యరాజ్యసమితి 1948డిసెంబర్10న విశ్వ మానవ హక్కుల ప్రకటనను ఆమోదించడంతో ప్రతి ఏడాది డిసెంబర్10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు గురైతే కోర్టుతో పాటు, మానవ హక్కుల కమిషన్ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని అన్నారు. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సభ్యులకు సన్మానం

ఆర్మూర్ పట్టణంలో సామాజిక సేవకుడు తులసిపట్వారి జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు అనీఫ్, ఉపాధ్యక్షుడు వినోద్‌ను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం



బుస్సాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ముప్కాల్ మండలం కొత్తపల్లిలో..



బోధన్ పట్టణ కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపుమార్చి ప్రతిష్ఠించడాన్ని వ్యతిరేకిస్తూ భారాస ఆధ్వర్యంలో జిల్లా అంతటా తెలంగాణ తల్లి విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. 20 ఏళ్ల క్రితం ఉద్యమ సమయంలో మేధావులు, కవులు, కళాకారుల ఆధ్వర్యంలో రూపొందించిన విగ్రహాన్ని రూపురేఖలు మార్చి ప్రతిష్ఠించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆందోళన



బోధన్‌రూరల్: మండలంలోని ఖండ్‌గావ్‌లో గ్రామస్తులకు రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ చేయాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఇటీవల గ్రామంలోని రేషన్‌షాప్‌లో కొంతమందికి సన్న బియ్యం మరికొంత మందికి దొడ్డు బియ్యం పంపిణీ చేపట్టారు. దీంతో గ్రామస్తులు అందరికీ సన్న బియ్యాన్నే అందించాలని మంగళవారం రేషన్‌షాప్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానికులు తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా సమస్యను విన్నవించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ గ్రామస్తులతో పేర్కొన్నారు.

హామీలను అమలు చేయాలి



నవీపేట: రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు ఆరోపించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాయక్‌వాడీ శ్రీనివాస్, మహబూబ్, నస్రీన్, సావిత్రి, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ టోర్నీ

నవీపేట: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సీఎం కప్–2024 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగనాథ్ మంగళవారం పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 10.30 నిమిషాలకు హాజరుకావాలని కోరారు.

హామీల అమలుకు కృషి

నవీపేట: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు విశేషంగా కృషి చేస్తోందని పార్టీ మండల నాయకులు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సాయరెడ్డి, భగవాన్, నవీన్‌రాజ్, గోపాల్, గంగాధర్, విజయ్, రాజు, సురేశ్, మూస, మహేందదర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- సబ్‌కలెక్టర్ వికాస్ మహతో
- మండల కేంద్రాల్లో ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు



బోధన్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సబ్‌కలెక్టర్ వికాస్ మహతో



ఆలూర్‌లో పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్

బోధన్‌టౌన్/ పెర్కిట్/ ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ/ వేల్పూర్/ నందిపేట్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పలువురు అధికారులు అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సీఎం కప్–2024 క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మున్సిపల్ శాఖ, మండల పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజయ మేరి పాఠశాల ఆవరణలో మంగళవారం సీఎం కప్–2024 క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి సబ్‌కలెక్టర్ హాజరై మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి, శరీర ధృడత్వానికి దోహద పడతాయని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంఈవో నాగయ్య, సీఐ వెంకటనారాయణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను తహసీల్దార్ నరేశ్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నరేందర్, రాజలింగం, బార్ల ముత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో సాయిరాం ప్రారంభించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడా జట్లు ఈ నెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారాం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్, గంగారెడ్డి, నిఖిత, రాజేందర్, మధు, జ్ఞానేశ్వర్, క్రీడాకారులు పాల్గొన్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రత్యేకాధికారులు ప్రారంభించారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగలన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మండలస్థాయి సీఎం కప్ క్రీడలను మండల అధికారులు ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఎంఈవో రేణుక, ఎంపీవో సాయిలు, ఈజీఎస్ ఏపీవో అశోక్, వేల్పూర్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజన్న, ఫిజికల్ డైరెక్టర్లు రాజేందర్, గంగారెడ్డి, సురేశ్, రాజేశ్వర్, దేవ సుకన్య, శరత్, సందీప్, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాధ చారి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంఈవో అవదూత గంగాధర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, నాంచారి శ్రీనివాస్, రాజేశ్వర్, సునీల్, గంగాదాసు, సంతోష్, పురుషోత్తం, ముత్యం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న ఎంపీడీవో



మెండోరాలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో

అంకాపూర్‌లో వన మహోత్సవం

పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో గంగాదేవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కె వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో 40 మొక్కలను నాటగా వీడీసీ వారు వాటి సంరక్షణకు ట్రీ గార్డులను అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు సాగర్, ఆంజనేయులు, సల్ల చిన్న అనంత్ రెడ్డి, పైడి చిన్నా గంగారెడ్డి పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

డిక్షనరీల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం డిక్షనరీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు చాకు లింగం, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-2 –	పుష్ప–2(తెలుగు) – 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3 –	పుష్ప–2(తెలుగు) – 9.30 1.35 5.40 9.45
స్క్రీన్-4 –	పుష్ప–2(తెలుగు) –2.05 6.10

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప–2(తెలుగు)–10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప–2(తెలుగు)–1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప–2–11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప–2(తెలుగు)–10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప–2(తెలుగు)–9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప–2(తెలుగు)–10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్-4	పుష్ప–2(తెలుగు)–9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప–2(తెలుగు)
నటరాజ్	పుష్ప–2 (హిందీ)
విజయ్	పుష్ప–2 (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్



రుద్రూర్‌లో ఆశాకార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



బోధన్‌లో..



ఎడపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆశాకార్యకర్తలు చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి జిల్లా నుంచి తరలివెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టులు చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముందుగానే ఆశాకార్యకర్తలను అదుపులోకి తీసుకొని సాయంత్రం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు.